# అద్దం

## "పెళ్ళానికీ, అద్దానికీ గు తేడా ఏమిటి?"

మొదటిది– మనకి తెలీని మన మా సిక రూపాన్ని బయటకిడ్చిపారేయా గృహోపకరణం (ది "థింగ్" అంటా నా ఫ్రెండ్ తన భార్యని వరదాకి)- పో రెండోది- కేవలం మన రూపాన్ని- కొద్దిగా మనకి తెలిసిన మన మానసికస్థితి చూపించి పెట్టగల స్నేహితుడు వంటి.

ప్రపంచ కాంతి కోతి చేతిలో నూతన మారణాస్త్రవే!....

సరి....అవి కనుక్కోవడం - సం నాశనం చెయ్యడం ఎలా వున్నా- మధ్యలో ఈ అద్దాన్ని ఎందుకు కనిపెట్టారో గదా! అసలే దొంగముండా కొడుకులు, పైగా విజ్ఞానవంతులు.... అద్దం కనిపెట్టారేగాని దాని ప్రభావం ఆపడం ఎవడబ్బతరం !..

అసలీ అద్దంవల్లనే పెళ్లాన్ని పొమ్మ న్నానో-లేక- పెళ్లాం పోవడంచేత అర్థం

సాయంత్రం నా పెయింటింగ్ పూర్తవ లేదు....జ్వ ర ం వా చ్చి స ర్దా షు-పైగా డ్రాక్యులా రక్తంకోసం వొచ్చాడు- - "జీతంతోసహా సర్వు ఆఫీసు డ్రాయర్లో మర్చిపోయాను...."– కొంచెం సవ్వడం లాటిదిచేసేను - అతగాడు వెళ్ళిపోయాడు మధ్యయుగంలోకి వెడుతున్నట్టు–తరువాత- నేనెం చెత్తకుండీలో కాయితమ్ముక్కని



ఈ పడక్కుర్చీలో వున్నప్పుడు నా స్నేహితులెవరో తెలీదు....పెళ్లాంపోయిం ఆ గొడవంతా చచ్చేంత సినిమాటి వుంటుంది- వుండాలని తెలీకండా కో కుంది గదా.... మా అద్దె ఇంటి హా సుదీర్ఘంగా సాగే దుర్ముహూర్త రూపంలో ఓ నిలువుటద్దం దాపురించింది.

మహర్షులు దర్శించింది చి దా న ం చేతనావస్థ, సత్యరూపం (కాబోలును)... అందిస్తే అందుకున్న వారంతా అర్థం తె సిన వారు కానక్కరలేదుగా.... దె బ్బ మతమై, ఇప్పటి మారణాస్త్రమైంది-అధు విజ్ఞానశాస్త్రం ఆవిష్కరణ జరిగింది... ఇప్పటికీ మాత్రం ప్రపంచ పురణా టూకీగా కంప్యూటర్లో దాచి పుంచా

గొప్పదవడం మొదలయిందో నాకు బాగా జ్ఞాపకంలేదు. అహంకారమే కునేగా పరి కొళుందులాగా సువాసనతో జ్ఞా ప కా న్ని నమిలి తిని జీర్ణించుకుంది.... జీవనగతిలో సిద్ధాంత పిశాచికి చిక్కిన దుర్బల మాంస శకలం నా వయస్సు....

అదిగో....ఆ రోజుఉదయం..నా భార్య నాకిచ్చిన కాఫీ దాని బొందలా వుంది.... టూత్‌పేస్ట్ ట్యూబ్‌ని. సరిగ్గా నొక్కలేదు అది....అందమైన మూర్ఖురాలు....మధ్యా హ్నం ప్లాస్టిక్ పూలు కొంది.... "నిజం పూలయితే ఇట్టే వాడిపోతా"యట- భగ వంతుడా....ఇంతటి స్టుపిడ్‌ని....ఆల్‌రైట్ అందమైన ఆడదానికి అందం గురించి తెలియాలనేం వుంది?.... డ్రాపిట్....

కాదుగా "పోనీ కాఫీ ఇవ్వనా?" అని ఆవిడ గారు అడగొచ్చునా? నథింగ్‌డూయింగ్– వాల్‌పోష్టర్లా మొహంపెట్టుకుని "మాఇంటి (అదో నరకం) నుంచీ వుత్తరాలేమయినా వొచ్చాయా?" అంది. పొయెటిగ్గా ఉత్తరం రాయడానికి వాళ్ళనాన్న కృష్ణశాస్త్రి కాదుగా! అప్పుడే సరిగ్గా....అక్కడే–తత్సత్–అద్దం నాకేదో బోధిస్తోంది.... అద్దం.... "నిర్హేతుక కృపాసర్పం" వజ్రయాన బౌద్ధం కాదు....కానీ ఏదో నిశ్శబ్దసంభాషణ నాతో జరిపేస్తోంది .... నాకేదేనా మళ్ళీ బి. పీ. ఎక్కువయిందా? సమన్వయ రహితంగా

శివాజీ

పెళ్ళాం, పంఘం, అద్దం ఒక్కసారిగా కట్టగట్టుకుని ఏపిటా దాడి నా మీద?! పెళ్ళాం- ఒకస్థితి- రక్త మాంసాల సహజ నైజం. ఇగో పి ట్రిల్ పి దాటిదాటి నా అంత సహజం .... ఓహ్ .... కొంచెకీపి పెయ్యి వర్ణగం హిపొక్రాట్ నా నేను .... అర్థం....తల్లిగా....నిజంగా....దయనాలి త్రిగుణాతీతంగా, అనంతపారదర్శకంగా అదెందుకు నాకు చెప్పాలిట?!....ఉఫ్ ..

"ఏమే....కిటికీని పట్టుకు-చుంటాం.. (ఎదురింటి పెదవమ్మరకి కాలు నిలవేలా లేదు....) తప్పుకో...." (మైగాడ్- దానికి కిటికీ తలుపుతో అక్రమ సంబంధం లేదే!)

తెల్లని లుంగీ, తిరిగిన చొక్కా- తెపల నేను....నాలుగు కాళ్ళగల బుద్ధి ప్లస్ మహాత్మత మమ్ము ప్లస్ అజ్ఞానం చేత మూర్ఖ మైన నాలుగావలి మగం దగుల్బాజీ బాలిక ప్లస్ వక్త దొంగవరకు అభిప్రాయాల దౌర్భాగ్యపు మాట- మెదడు ప్లస్ అనుక్షణం ఎదిగే బ్రమరూపంపెరిగే నేను: ది బిగ్ జీరో....

చెప్పబర్ధంచేత తెలిసిపోతోంది... కానీ చేజారిపోతోంది....ఈ నా చేతితో సౌంద ర్యాన్ని స్పృశించాను: పింగాణీ ప్లేటుని స్థిరంగా, బలంగా పట్టుకున్నాను-కానీ నాకు తెలిసిన దాన్ని పట్టుకోలేకపోవడం ఏమిటి?

హాయిగా స్నానం చెయ్యాలి....ఆదిమ కాలపు మనిషి నాటి నుంచీ ఆధునిక ప్రగతి కప్పెట్టిన దొంగాటకపు తెరల మాళి దాకా - దులుపుకుని కడిగేసుకోవాలి ...

అరబ్బీవాళ్ళ సమస్త సుగంధద్రవ్యాలూ శ్రీమతి మేగ్బత్ కి కాదు-నాకు-నాకేకావాలి. అప్పుడుగానీ ఈ మురికి వదలదు... మరి అద్దం స్వాహిలీ భాషలో చెప్పడం లేదుగా....సుస్పష్టం అంతా....

-ట్రాష్....ఏం వొదలాలిట?....

అదిగో....అద్దం మంచీ ఇటు తిరగాను కదా....ఇహ మొదలు.... కొన్నివేల ఉదా హరణలు, (జిడ్డు కృష్ణమూర్తిగారు తల కిందులయినా సరే) అనుభవాలు (గొప్ప తప్పులు) ఇన్స్టెంట్ కాఫీ వంటి అభి ప్రాయాలు....ఇంప్రెషన్స్....అన్ని పునః ప్రారంభం...."మంగళా .... పూర్వబంధ ముల, పూర్వవాసనల కోసి కడిగివేయుచె వు త్తమ"....(మా?)

నా యెదర ఈ జీవిత నైరూప్య చిత్రం పూర్తవడంలేదు. నాతో ఎవరో ఏదో చెబు తున్నారు- చెప్పడవేగాని చెప్పింది కాదుగా ముఖ్యం! ఇహనేం దంచుతున్నాడు - ప్రపంచ సభాసదులతోపాటు నేనూ వెర్రి ముండావాణ్ణే మరి!....

ఉత్తరక్షణం "కెఫెటేరియా" కివొచ్చాను అక్కడ మానవతా విలువనీ, నిజదృష్టినీ, అనంత సమన్వయాన్ని ఒక కుక్క నాకు గానీ, ప్రపంచానికిగానీ ఎలా చెప్పగలుగు తోంది? అదేం....అక్కడ.... నా పక్కన "చా" తాగుతున్న మనిషి తాలూకు కుక్క తనకయిష్టమయిన దేన్నీ క్షమించడం లేదు.... కొరికిపారేస్తోంది.... అరిచి భయ పెడుతోంది.... హఠాత్తుగా నా మీదకి దూకింది.... ప్రమాదాన్ని ఘోరంగా సమీ క్షించబోయాను. ....ఇంప్రెషన్.... అది కేవలం నా కాళ్లు నాకింది.... నింపాదిగా వెనక్కి మళ్ళింది.... "చలేంగె బయ్.... హోటల్ దిక్కెల్లిలొల్లి, మల్లదీంతోని.... చల్" అన్నాడు కుక్క తాలూకు ఆసామి స్నేహితుడు....

మనిషినీ, ఖాళీ పేస్ట్ ట్యూబునీ, ఆబ్ స్ట్రాక్ట్ పెయింటింగ్నీ, చిన్న జోకునీ సహస్ర కోణాల్లోచూపిన నా బోడి దృష్టి, విమర్శ ఏమైంది?- వెధవది- మాట్లాడి, తాకి, చూసి- ఇంతచేసి ప్రపంచ శరీరపు మనస్సుని "తెలుసు"కో లేకపోయాను. కుక్క-ముండ నాకాళ్లు నాకేసి నా తత్వాన్ని పట్టేసిందే?!....

- అద్దమా? కుక్కా? రూపాంతరంచెందని భార్యా? ఏదిఎవరు? వస్తువుమీది అనుమానం జ్ఞానమౌతుందా? కాంప్లెక్స్ల నిర్ణయాల మీంచి జారిపడ్డ నా గాయాలకు ఔట్ దేవెడ్ ఆయింట్మెంట్....? స్వప్నంలో రాలిన పువ్వుల్ని నిజంలో ఏరుకుంటున్నట్టు కవితా శరాఘాతం....డామిట్ .... ప్చ్.

ఉదయం ఏడుగంటలనుంచీ రాత్రి ఒంటి గంటవరకూగల పంఘంలో అజ్ఞానప్రకాశం జరిగినప్పుడు తప్పకుండా నన్ను నేను "సృజించుకుంటాను". రాత్రికి మళ్ళీ నన్ను నేను సీలింగ్ఫాన్ కింద పడుకోబెట్టుకుం టాను. 40 సంవత్సరాల స్వ్యాపాని!

"జగతీవిషసారపాయి, పంతత శూలాగ్ర శాయి" కిమల్లే తెల్లారగానే నాసమ్యక్దృష్టినీ చేతనాన్నీ దుప్పటితోసహా దులుపుకుని మళ్లీ కాఫీ కప్పుకి తయారు-

కాఫీ కప్పుతోసహా నా భార్య సిద్ధంగా వుండాలి....పెళ్లాం అనగా తన్ని తగిలేస్తే బూమ్రాంగ్లా తిప్పి మనదగ్గరకే రావాలి. వస్తే ప్రేమవున్నట్టు ముండకి- లేదూ - ప్రేమా, రాహిత్యమూ రెండూ తెలీని శిలా శకలం అయితీరాలి- ఇతరులది డ్యూటీ- నాది పని.... కళ- కనుక....వచ్చేసింది.... సంపూర్తిగా వచ్చేసింది నా భార్య....బోడి!

అంతే-తనని చూడాలి-అనక ఆఫీసులో స్నేహితుడిని చూడాలి. చూడగానే అతగాడి కిళ్ళీనోరుకంటే- నాతప్పు,నా ఇగో, నాకు నేను అద్దంలో సుస్పష్టంగా కనబడగానే.... కరాళమృత్యుగహ్వరంలోకి గభీమని దూకిన చప్పుడు.... వాహ్....

నా హిపొక్రసీ....అందాల బుజ్జిముండ- రాత్రి దాకా నన్ను కాపాడకామానదు.... రాత్రికి నా నైజం- దొంగపీనుగ నన్ను చంపకామానదు.."విమర్శనిశిత కుఠారము" ఆరంభించిన ఆబ్స్ట్రాక్ట్ పెయింటింగ్, కెఫెటేరియాలో కుక్క, చెప్పాల్సింది చెప్పాయి.... వర్ణనకీ దాని వస్తువుకీ ఇద మిద్ధం తేల్చాల్సింది నేనే....

ఉదాత్తపదాన్నివినే జ్ఞానబుద్ధుడంత చెవీ, సంకేతాన్ని దాటిన ఆచరణకి దారితీసే బల మైన కాళ్లు, ఆకార నిరాకారాలకతీతమైన సువిశాల మనోచైతన్యం నాఅద్దం నాకు చూపెట్టాలని- అద్దానికి నా ప్రార్థన.... ❊

(విత్తల్-ఈ భూమ్మీద పువ్వులూ, కన్నీళ్లూ వున్నంత కాలం చూతోవుంటావని-ఇది నీకోసం! శివాజీ